APTEL/25/A2843

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 37    ప్రకాశం, శనివారం 01- 11 - 2025    పేజిలు : 4    వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## ఏపీలో భిక్షాటన నిషేధం.. జీవో జారీ చేసిన ప్రభుత్వం



**క్రైమ్ కౌంటర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు 'భిక్షాటన నివారణ (సవరణ) చట్టం- 2025' అధికారికంగా ప్రచురితమైంది.

ఈ చట్టం అమలుతో ఇకపై ఏపీలో ఎక్కడ భిక్షాటన చేసినా.. తీవ్రమైన నేరంగా పరిగణించనున్నారు. ఈ నెల 15న చట్టానికి గవర్నర్ ఆమోదముద్ర వేయగా.. 27న ఏపీ గెజిట్‌లో చట్టం ప్రచురితమైంది. లా డిపార్ట్‌మెంట్ సెక్రటరీ గొట్టాపు ప్రతిభా దేవి సంతకంతో జీవో ఎంఎస్ నం.58 విడుదల చేశారు. ఈ చట్టాన్ని సంక్షేమ, పోలీసు శాఖ సమన్వయంతో అమలు చేయనున్నాయి. రాష్ట్రంలో పెరుగుతున్న భిక్షాటన మాఫియా, వ్యవస్థీకృత భిక్షాటనను పూర్తిగా నిర్మూలించడం, నిరుపేదలకు పునరావాసం కల్పించాలన్న లక్ష్యంతో చట్టాన్ని తీసుకొచ్చారు...

## చెనికల వారి నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**పామూరు, అక్టోబర్ 31, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాల పల్లె చెనికల వెంకటేశ్వరరావు కుమారుడు ప్రవీణ్ కుమార్ ల నిశ్చితార్థం వేడుకలు విజయవాడలోని సుందర కమల నిలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ నిశ్చితార్థం వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ప్రవీణ్ కుమార్, శ్రావణి లకు అభినందనలు తెలిపారు. ఈ నిశ్చితార్థం వేడుకల్లో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చెనికల మాల కొండయ్య (కరణం) చెనికల చినమాల కొండయ్య (బొజ్జయ్య) చెనికల నాగేశ్వరరావు, మానం మల్లికార్జున రావు, కిరణ్, బొడ్డు సుధాకర్, రవి, చెనికల రామయ్య, మానం రత్తయ్య, చెనికల కుటుంబ సభ్యులు, బాలే బోయిన వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టీటీడీ పరకామణి చోరీ కేసులో మరో కీలక పరిణామం




అమరావతి, అక్టోబరు31 టీటీడీ పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లో ఇవాళ(శుక్రవారం) విచారణ జరిగింది. ఈ క్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. న్యాయస్థానం నోటీసులు జారీ చేసిన వారిలో దేవదాయ శాఖ ముఖ్యకార్యదర్శి, లీగల్ సర్వీసెస్ అథారిటి మెంబర్ సెక్రటరీ, తిరుపతి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీఐడీడీజీ, టీటీడీ ఈవో, సీవీఎస్ఓ, తిరుపతి వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, పరకామణి అప్పటి అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి సతీష్ కుమార్, నిందితుడు పీవీ రవికుమార్ ఉన్నారు. అయితే తదుపరి విచారణని నవంబరు 17వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్ ఇచ్చిన ఉత్తర్వుల చట్టబద్ధతను తేల్చే వ్యవహారాన్ని న్యాయమూర్తులు జస్టిస్ రఘునందనరావు, జస్టిస్ సుభేందులకు చీఫ్ జస్టిస్ అప్పగించారు. పరకామణి చోరీ కేసుపై రాజీ, ఇతర అంశాలపై తాను ఇచ్చిన ఉత్తర్వులను సీజే ముందు ఉంచాలని గతంలో సింగిల్ జడ్జ్ ఆదేశించిన విషయం తెలిసిందే.

## రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ

**దేశ ఐక్యత సమగ్రతను లిపెంపొందించడమే ప్రధాన లక్ష్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి .సుబ్బారావు**





**మార్కాపురం, అక్టోబర్ 31:** ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు భారతదేశంలోని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం నిర్వహించారు . అనంతరం సర్కిల్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, యువకులు, పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన రహదారి గుండా ఎస్ వి కె పి కళాశాల లోని ప్లే గ్రౌండ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు మాట్లాడుతూ, దేశ ఏకీకరణలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఈ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని జరుపుకున్నట్లు తెలిపారు. ఏక్తా దివాస్ అనగా దేశ ఐక్యత, సమగ్రతను ప్రోత్సహించడం అని అన్నారు. భారత దేశ రాజకీయ ఏకీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలకు నివాళి అర్పించడం దీని యొక్క ప్రధాన ఉద్దేశం అని అన్నారు.. ఈ పరుగు ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడమే కాకుండా శారీరక మానసిక ఒత్తిడిని జయించి మంచి ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పౌరులందరూ కలిసి పాల్గొనేందుకు, సమగ్రత ఐక్యతను ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని పెంపొందించేందుకు సంఘీభావం చూపేందుకు దోహదపడుతుందని, విశ్లేషించారు.. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సైదు బాబు, గ్రామీణ ఎస్సై పి. అంకమ్మరావు, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.....

## ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల కల్చరల్ ఫెస్ట్‌లో మెరిసిన తెలుగు ఇండియన్ ఐడల్ ఫైనలిస్టులు







**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు:**ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఆవరణ గురువారం సాయంత్రం సంగీతం, ఉత్సాహం, వెలుగులతో కళకళలాడింది. "కల్చరల్ ఫెస్ట్%–%2025"లో ఆహా ఓటిటి వేదికపై సంచలనం సృష్టించిన తెలుగు ఇండియన్ ఐడల్ ఫైనలిస్టులు ముఖ్య అతిథులుగా పాల్గొనడంతో క్యాంపస్ మొత్తం ఆనంద తరంగాలతో మార్మోగిపోయింది.

ఫైనలిస్టులు ధీరజ్, పవన్ కళ్యాణ్, బృంద, శ్రీష్టి తమ మధుర గానాలతో విద్యార్థులను మంత్రముగ్ధులను చేశారు. ఒక్కో పాట ముగిసినప్పుడల్లా చప్పట్లు, హర్షధ్వానాలు మార్మోగాయి. ముఖ్యంగా "హ్యాపీ డేస్" పాటకు వందలాది మొబైల్ లైట్లు వెలిగించి విద్యార్థులు సృష్టించిన దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, "విద్యార్థుల ఎనర్జీ అద్భుతంగా ఉంది. ఇండియన్ ఐడల్ బృందం అద్భుత ప్రదర్శనతో అందరినీ అలరించింది. మా విద్యార్థులు ఈ వేడుకను సంపూర్ణంగా ఆస్వాదించారు. ఇలాంటి కార్యక్రమాలు వారికి కొత్త ఉత్తేజాన్ని అందించి చదువుపై మరింత దృష్టి పెట్టేందుకు దోహదం చేస్తాయి," అన్నారు.

సింగింగ్ టీమ్ మాట్లాడుతూ, "ప్రకాశం విద్యార్థుల ఉత్సాహం మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. వాళ్ల స్పందనతో మేము మరింత ఉత్సాహంగా పాడాము. ఇది మాకు అద్భుతమైన అనుభవం," అన్నారు.

కళాశాల ప్రిన్సిపల్ డా. చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ, "సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయి. ఇవి వారి సమగ్రాభివృద్ధికి తోడ్పడతాయి," అన్నారు.

కార్యక్రమం అనంతరం కళాశాల మేనేజ్‌మెంట్, తెలుగు ఇండియన్ ఐడల్ టీమ్‌ను సత్కరించి, కృతజ్ఞతలు తెలిపింది. అలాగే విద్యార్థులు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కళాశాల మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కల్చరల్ ఫెస్ట్ లో వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, అకడమిక్ ఇన్‌చార్జ్ ఎస్.ఎన్. మీరావలి, కల్చరల్ క్లబ్ ఇన్‌చార్జ్ డా. పావని, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు విద్యార్థులతో పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహం, అధ్యాపకుల అంకితభావం, గాయకుల ప్రతిభతో ఆ సాయంత్రం నిజమైన సంగీతోత్సవంగా మారిపోయింది.

## పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు విచ్చేసి రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం రక్త దానం చేయడానికి వచ్చిన వారితో మాట్లాడటం జరిగినది. 127 మంది రక్త దానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ఎమ్మెల్యే

ఒక్కరికి అభినందనలను తెలియజేశారు. ఆరోగ్యవంతమైన యువత ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని అలవాటుగా చేసుకొని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. డీఎస్పీ బాలసుబ్రమణ్యం రక్త దానం చేసిన వారితో మాట్లాడుతూ అందరికి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న కందుకూరు గుడ్లూరు సి ఐ, కందుకూరు రూరల్, ఉలవపాడు, గుడ్లూరు, లింగ సముద్రం, వి వి పాలెం పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు పోలీస్ స్టేషన్ సిబ్బంది, కందుకూరు నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, స్వర్ణ స్వయం కృషి మానసిక , దివ్యాంగుల పాఠశాల సిబ్బంది, కార్యకర్తలు, రెడ్ క్రాస్, రక్త దాతల వాట్సాప్ గ్రూప్ సభ్యులు సభ్యులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ సంస్థ వారు మరియు కందుకూరు గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వ రక్త సేకరణ చేశారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సమూలన నిర్మూలనే లక్ష్యం





**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....** హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సమూలన నిర్మూలనే లక్ష్యంతో, మరియు మాదకద్రవ్యాల సమూల న నిర్మూలన లక్ష్యంతో ఈ కొన్ని దశాబ్దాలపైగా సమాజాన్ని పట్టిపీడిస్తున్న హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి, మరియు మాదకద్రవ్యాలను లను గ్రామస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టటం ద్వారానే నిర్మూలించడం సాధ్యమవుతుందని ఒక సదుద్దేశంతో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు సంయుక్తంగా సమగ్ర ఐసి అవగాహన కార్యక్రమాలను ఆగస్టు 12 2025 నుండి అక్టోబర్ 31 వరకు సుమారుగా 80 రోజులు పాటు రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఐఇసి అవగాహన కార్యక్రమాలను (ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ ) హెల్ప్, స్వచ్ఛంద సంస్థ మరియు బ జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం( దిషా) హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాలో,ని నాగులప్పలపాడు మార్టూరు అద్దంకి కొరిశపాడు మండలాల్లో చేపట్టిన కార్యక్రమాలు వివరాలను హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పి యూ ప్రాజెక్ట్ స్వచ్ఛంద సంస్థడైరెక్టర్ బి. వి సాగర్ శుక్రవారం ఒంగోలు రాజీవ్ నగర్ లోని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో సిబ్బందితో కలిసి వివరాలు వెల్లడించడం జరిగినది 80 రోజులు సమగ్ర ఐ ఇ సి ప్రచార రథం, ఉధృతమైన స్థాయిలో అభ్యసించండి! నిరోధించండి! స్ఫూర్తినింపండి! అనే నినాదంతో ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో, అంగన్వాడీ వర్కర్స్ కు, ఆశా వర్కర్స్ కు, మహిళా సమైక్య పొదుపు సంఘాల గ్రూపుల యొక్క వివో లకు మండలకు సమైక్య, అధ్యక్షులకు మహిళా సంఘాలకు, జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు, వివిధ ఫ్యాక్టరీస్ లో పని చేసేటటువంటి కార్మికులకు, లారీ డ్రైవర్లకు, క్లీనర్లకు, సమాజంలోని వివిధ వర్గాల అన్ని సంఘాల ప్రతినిధులకు, గ్రామవార్డు మెంబర్లకు కౌన్సిలర్లకు, మహిళా పోలీసులకు, సచివాలయ సిబ్బందికి, గ్రామ కార్యదర్శులకు, మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ రెవెన్యూ సహాయకులకు, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు పౌష్టాహారం పంపిణీ చేయడంలోనూ , హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత చూపించకూడదని వారి పట్ల ప్రేమ ఆత్యాయత, ఆదరణ, కలిగి ఉ ండాలని అని, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు అపోహల ద్వారానో భయభ్రాంతుల ద్వారానో మధ్యలో మందులు వాడకుండా మానివేసిన వారిని గుర్తించి వారిని తిరిగి మందులు వాడుకునే విధంగా కార్యక్రమాలు చేపట్టటం, మండలాల్లో వివిధ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు ఉచిత వైద్య పరీక్షలు చేపించటం, ఎవరికైనా టి.బి మరియు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు వచ్చిన వారిని వారి యొక్క ,వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచి ప్రభుత్వ వైద్యశాలలోని ఏఆర్టి సెంటర్ కు పంపించడం ఉంచి వారిని ప్రభుత్వ వైద్యశాలలోని ఏఆర్టి సెంటర్ కు మెరుగైన వైద్య సేవలు అందించటం, ఇలా అన్ని వర్గాల ప్రజలకు ఈ అవగాహన కార్యక్రమాలను చేరువ అయ్యేటట్టు చేయటమే కాకుండా, ఐ.ఇ.సి ఎల్.ఈ.డి వాహనము ద్వారా సుమారుగా ఈ నాలుగు మండలాల్లో 30 గ్రామాల్లో ఎల్ ఈ డి వాహనం ద్వారా ప్రచారం నిర్వహించడం , గ్రామాల్లో, మండల ప్రధాన జన సమూహం ఉండే కూడలి లో ఐ. ఈ. సి (ఇన్ఫర్మేషన్,ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) స్టాల్ ఏర్పాటు చేసి కరపత్రాలు పంపిణీ చేయడం ద్వారా మరియు వివిధ ప్రాంతాల్లో ప్రధాన కూడలిలో కళ జాతర్ల ద్వారా జానపద గేయాలు నాటికలు ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం, గోడపత్రికల ద్వారా కరపత్రాల ద్వారా ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు చేపట్టటం ఇలా ఈ 80 రోజులు సుమారు 25 వేల పైగా జనాభాకు, విద్యార్థిని విద్యార్థులకు ఈ సమగ్ర ఐ ఈ. సి ప్రచార రథం కృషి చేయటం జరిగిందని, అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయంలో విద్యాసంస్థల్లో వివిధ ప్రాంతాల్లో వ్యక్తిగతంగా వారు యెక్క ఆరోగ్య స్థితిని క్షణాల్లోతెలుసుకునే విధంగా విధంగా ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థల. రూపొందించినటువంటి” చెక్ యువర్ హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్' అనే క్యూఆర్ కోడ్ అనేకమంది ఈ క్యూఆర్ కోడ్ ను వినియోగించుకుని వారి వ్యక్తిగత ఆరోగ్య స్థితిని తెలుసుకునా వారి ఆరోగ్యం పై కొన్ని అనుమానాలు ఉన్న కొంతమంది వెంటనే ప్రభుత్వం వైద్యశాలకు వెళ్లి పూర్తిస్థాయి వైద్య పరీక్షలు చేపించుకుని వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవడం జరిగింది ఈ 80 రోజులు పాటు ప్రచార రథం ఇంటెన్సిఫైడ్ ఐఇసి అవగాహన కార్యక్రమాలు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పి.యు ద్వారా ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు మరియు, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు ఐ. పి ఎస్ ఇంటెన్సిఫైడ్ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములై వారు ప్రత్యక్షంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొనటం మరియు ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి అవగాహన కార్యక్రమాలు మొదలైన నాటి నుండి క్షేత్రస్థాయి వరకు ఈ అవగాహన కార్యక్రమాలు ప్రజలు చెంతకు చేరే విధంగా హెల్ప్ పి యూ సిబ్బందిని ప్రోత్సహించినటువంటి ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే నీలకంఠారెడ్డి ఐ. ఏ. ఎస్,ఆంధ్రప్రదే ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఐఈసి జాయింట్ డైరెక్టర్ డాక్టర్.టి.మంజుల, ఎయిడ్స్ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రివెన్షన్ యూనిట్ జాయింట్ డైరెక్టర్ ఆర్. గణపతి రావు, జాయింట్ డైరెక్టర్, డాక్టర్ కే కామేశ్వర ప్రసాద్, బాపట్ల ప జిల్లా జిల్లా వైద్య అధికారి, డాక్టర్ కె వెంకటేశ్వరావు జిల్లా క్షయ లెప్రసీ, మరియు టీబి నియంత్రణ అధికారి డాక్టర్ వి సోమల నాయక్ జిల్లా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ సయ్యద్ జానీ భాష, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ కిరణ్ కుమార్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పి యూ ద్వారా హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివిసాగర్ మరియు వారి సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో కూడా అందరి సహకారంతో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిని పూర్తిస్థాయి నిర్మూలన చేయుటకు, మరకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలన చేయుటకు ఉధృతస్థాయిలో, తీవ్ర స్థాయిలో నిరంతరం కృషి చేస్తామని సహాయ సహకారాలు అందిస్తూ మేము చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రింట్ మీడియా ద్వారా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు మరింత చేరువ చేసినటువంటి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ మండలంలోని ప్రతి తాసిల్దారుకు, మండల ప్రజాపరిషత్తు అధికారులకు ప్రజాప్రతినిధులకు,ప్రభుత్వ ప్రభుత్వ అధికారులకు కళాశాల ప్రిన్సిపాల్ లకు డైరెక్టర్లకు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలోహెల్ప్ పి యూ ప్రోగ్రామ్ మేనేజర్ డి దుర్గ సురేంద్ర, అద్దంకి నాగులప్పలపాడు కొరిసపాడు హెల్ప్ పి యు ఔట్రిచ్ వర్కర్లు ఆర్ కృష్ణవేణి, ఎం మల్లేశ్వరి, పి దుర్గా భవాని, బి హరితలిపి ఈ లు పాల్గొన్నారుపాల్గొన్నారు

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆకుపాటి వెంకటేష్





**పామూరు, అక్టోబర్ 31, క్రైం కౌంటర్ వి.వి పాలెం(మం)** అయ్యవారి గ్రామం నందు టెంకం ప్రసాద్ యాదవ్ మేనకోడలు ఆవుల దుర్గ లక్ష్మి,
పామూరు టౌన్ స్థానిక అనిల్ గార్డెన్స్ నందు పోలేపల్లి సిద్ధయ్య కుమార్తె శిరీష వివాహ వేడుకలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించారు . ఈ ఎంపీటీసీ నాయబ్ రసూల్ , నీరుకట్టు రసూల్ , గద్దె సుధాకర్, ఇండ్ల నరసింహ రావు,తాటిపత్రి మాలిద్రి రెడ్డి,తాళ్లపల్లి వెంకటీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం బ్యారేజీకి పోటెత్తిన వరద



ప్రకాశం బ్యారేజీకి మళ్లీ వరద పోటెత్తింది. తుఫాన్ కారణంగా తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురవడంతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఆ నీరు కృష్ణానదిలో కలుస్తుండటంతో ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తుతోంది. ఎగువ నుంచి 5,66,860 క్యూసెక్కుల వరద వస్తోంది. దీంతో గేట్లన్నీ పూర్తిస్థాయిలో ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టే దిగువకు విడుదల చేస్తున్నారు. రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. పులిచింతల నుంచి 3,82,295 క్యూసెక్కులు, పాలేరు నుంచి 23,967, కీసర నుంచి 96,244 క్యూసెక్కుల వరద వస్తోంది. ఎన్టీఆర్ జిల్లాలో ప్రవహించే మునేరుకు ఎగువ నుంచి 1,49,946 క్యూసెక్కుల నీరు వస్తోంది. ఈ మొత్తం నీరు కృష్ణానదిలోకి చేరుతోంది. నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉ ండాలంటూ ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. శుక్రవారానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అయితే ఎగువన కురిసిన వర్షాలకు కొన్ని రోజులు వరద హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉందని పేర్కొంది.

# నిత్య సరుకులు పంపిణీ కార్యక్రమం




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**పట్టణం లోని 3వ వార్డు లో మొంథా తూఫాన్ బాధ్యులకి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలనుసరంగా పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు , ఏపీఐడబ్ల్యూవిసి డైరెక్టర్ పోకూరి రాంబాబు,3వ వార్డు అధ్యక్షులు పువ్వాడి కోటయ్య,మొనపాటి సుబ్బరాజు(3వ వార్డు డీలర్) వేముల ఫణి(3వ వార్డు డీలర్), తెలుగు యువత ఉపాధ్యక్షులు గుర్రం మధు,రాష్ట్ర టిడిపి బీసీ మేదర సాధికారత సమితి సభ్యులు భవనాశి వెంకటేశ్వర్లు, యర్రా ముసలయ్య (2వ వార్డు డీలర్), కాలేషా, టిపిడబ్ల్యూ పువ్వాడి మౌనిక,పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ మయూరి కంసాని,పట్టణ కార్యదర్శి రసూల్ బీ,యర్రా మధు, చింతగుంపల మనోజ్, 3వ వార్డు వీఆర్వో మెండా శివన్నారాయణ, 4వ వార్డు అధ్యక్షులు చల్లా మహేంద్ర, చేతుల మీదుగా 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను పంపిణి చేశారు.

# వరద బాధితులకు పరామర్శించిన వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి ఉలవపాడు,** మండలం లోని వీరేపల్లి పడమర యానాది కాలనీ లో మొంథా తుఫాన్ కారణంగా రోడ్డు కొట్టుకుని పోయి రాకపోకలకు ఇబ్బంది ఉన్న రోడ్డు ను పరిశీలించి పంచాయతీరాజ్ ఏఈ తో ఫోన్ లో మాట్లాడి రోడ్డును త్వరగా వేయించాలని కోరారు. మీరు త్వరగా రోడ్డు వేయించక పోతే నా సొంత నిధులు తో నేనే రోడ్డు వేయిస్తానని చెప్పారు. తరువాత ఎస్టి కాలనీలో 30 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిరెడ్డి, వెలిచెర్ల ధనకోటి, జిల్లా నాయకులు చీమల రాజా తల్లపనేని గోపి వెలిచెర్ల చంద్రశేఖర్, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య కొటు కోటయ్య తాడికొండ వెంకట్రావు, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు పాలవల్లి అమర్నాథ్ రెడ్డి మండల నాయుకులు సయ్యద్ దస్తగిరి సాహెబ్ మానం సుబ్బారావు, సోషల్ మీడియా అలూరి మధు,వీరేపల్లి నాయకులు వైస్ ప్రెసిడెంట్ పొట్టేళ్ల మాల్యాద్రి, వార్డ్ మెంబర్ చౌటురి జాన్, తాటితోటి శేషయ్య, మాజీ వార్డు సభ్యులు మల్లవరపు శ్రీనివాసులు,నన్నం నారాయణ, నల్లగంగు మాల్యాద్రి తెల్లపాటి వెంకటేశ్వర్లు దార్ల ధనుంజయ, మర్లపాటి సుమన్ దగుమాటి ముసలయ్య, మర్లపాటి ప్రసాద్ గోల్లపూడి మధు, కోటేశ్వరరావు, శ్రీను, మాల్యాద్రి, వెంకట్రావు వెంకటేశ్వర్లు గ్రామ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పుస్తకాలలో తీర్మానాలను వ్రాయాలి..



**వలేటివారి పాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**పొదుపు మహిళలు గ్రూపు లావాదేవీలను తీర్మానం పుస్తకంలో రాయాలని స్థానిక ఏపిఎం శ్రీనివాస్ రావు అన్నారు. వలేటివారిపాలెం మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు మహిళలకు బ్యాంకు తోపాటు పలు సంస్థలు జీవనోపాధి రుణాలు మంజూరు చేస్తున్నాయని తెలిపారు వీటి చెల్లింపులు ప్రతినెల జరిగే లావాదేవీలను తీర్మానం పుస్తకంలో రాసుకోవాలన్నారు లేని పక్షంలో దీర్ఘకాలంలో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వివరించారు పుస్తకాలు తీర్మానాలు రాయడానికి గ్రామ సంఘ విఓఎల్ నియమించినట్లు తెలిపారు కావున ప్రతి గ్రామ సంఘానికి లోని పొదుపు గ్రూపు రా పుస్తకాలను ఆ గ్రామ లు తప్పనిసరిగా రాయవలసి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు మహిళా సంఘాలు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలి - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు



**ఉలవపాడు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి, ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేరేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై, అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అధికారులు పెద్దపీట వేయాలని, పారిశుద్ధ్య నిర్వహణను పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆఫీసులకు వచ్చినప్పుడు అధికారులు సమయపాలన పాటించాలని, జనన%–%మరణ ధ్రువపత్రాలు వంటి సేవలను త్వరితగతిన మంజూరు చేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పట్ల ఎవరు అలసత్వం వహించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా కృషి చేయాలని తెలిపారు.

గత వైసిపి ప్రభుత్వం లో పంచాయతీ నిధులను దారి మళ్లించి పంచాయతీల అభివృద్ధిని విస్మరించారని, కానీ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మంత్రినారా లోకేష్ గ్రామాలలో ప్రజల మౌలిక వసతుల కల్పన కొరకు ఎంత మొత్తంలోనైనా నిధులు వెచ్చించటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మండలంలోని ప్రజలు తమ పలు సమస్యలను ఆయనదృష్టికి తీసుకురాగా, ఆయా శాఖలకు సంబంధించిన విషయాలను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరై, కిందిస్థాయి సిబ్బందితో సమన్వయంగా గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఇటీవల తుఫానుతో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, ఎమ్మార్వో శ్రీనివాసరావు, మరియు ఎంపీపీ వాయల మస్తానమ్మ, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హ్యాట్సాఫ్ టు.. సి ఐ ఎం బీమా నాయక్



**పామూరు, అక్టోబర్ 31, క్రైం కౌంటర్** ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేసే పామూరు మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ కు పామూరు మండల ప్రజలే కాదు ఆయన గురించి తెలిసిన ప్రతి ఒక్కరు హాట్సాఫ్ చెప్పాల్సిందే .. ప్రజలు తెలిపిన విషయాల్లోకి వెళ్తే ముందుగా దైవ కార్యక్రమంగా పామూరు పట్టణంలోని మదన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు లో ఏటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడటం, వినాయక నిమజ్జనం, గంధమోత్సవ కార్యక్రమం లో ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు లేకుండా అహర్నిషలు కష్టపడిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్ పామూరు సర్కిల్ ప్రజలు శభాష్ అంటున్నారు. ముఖ్యంగా మొంథా తుఫాన్ వలన పామూరు మండలంలోని పామూరు, చంద్రశేఖరపురం (సిఎస్పురం), వెలిగండ్ల మండలంలోని లోతట్టు ప్రజలకు వాగులు వంకలు కు వారు ప్రమాదం కాకుండా నిరంతరం నిద్రపోకుండా వారి సబ్ ఆర్డినెతో సమన్వయం చేసుకుంటూ వాగుల వంకలు ప్రవహించే చోట, గస్తి నిర్వహించి వారికి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి భోజనం ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశారు. మూడు మండలాలలో ఎటువంటి ప్రాణహాని జరక్కుండా చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్ ప్రజలు అభినందన తెలిపారు.



## నవంబరు 4 నుంచి 6 వరకు మంత్రి కందుల దుర్గేష్ లండన్ పర్యటన



అమరావతి, అక్టోబరు31 ప్రపంచ పర్యాటక యవనికపై ఏపీని నిలబెడుతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. నవంబరు 4వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు లండన్‌లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదీన లండన్ పర్యటనకు బయలు దేరుతున్నట్లు చెప్పుకొచ్చారు. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)–2025 ప్రదర్శనలో పాల్గొంటున్నట్లు వివరించారు. లండన్ పర్యటనలో 30 మంది విదేశీ ప్రతినిధులతో ఏపీ పర్యాటక రంగ అభివృద్ధిపై చర్చలు జరుపుతామని వెల్లడించారు మంత్రి కందుల దుర్గేష్. అమరావతి వేదికగా ఇవాళ(శుక్రవారం) మీడియాతో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. ఏపీని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విదేశీ పర్యటన ఉంటుందని పేర్కొన్నారు. డబ్ల్యూటీఎం వేదికగా ఏపీ స్టాల్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర పర్యాటక ప్రదేశాలకు ప్రాచుర్యం కల్పిస్తామని తెలిపారు. లండన్ పర్యటనలో భాగంగా పలు దేశాల్లో పర్యాటక రంగం ఎలా అభివృద్ధి చెందుతున్నదో అధ్యయనం చేస్తామనిపేర్కొన్నారు మంత్రి కందుల దుర్గేష్.ఏపీ పర్యాటకానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. ఏపీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చేందుకు కృషి చేస్తామని వివరించారు. ఏపీ పర్యాటక రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడం వల్ల విదేశీ పర్యాటకుల తాకిడి పెరిగి పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. తద్వారా ఏపీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతాయని భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు

## అధికారులకు ఆది ఆంధ్ర కాలనీ కృతజ్ఞతలు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కందుకూరుటి –ఆదిఆంధ్ర కాలనీ మధ్య రాకపోకలకు ఇబ్బందులు వచ్చిన క్రమంలో అధికారులకు లేఖలను పంపించారు. ఈ క్రమంలో అధికారులు సానుకూలంగా స్పందిస్తూ వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత బ్రిడ్జి దగ్గర తాత్కాలికంగా రాకపోకలు ఇబ్బందులేకుండా చేస్తామని చెప్పి ఆనాడు హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన విధంగా బ్రిడ్జి దగ్గర పనులు ప్రారంభించడం వలన ఆది ఆంధ్ర కాలనీ ప్రజలు అధికారులకు ఆది ఆంధ్రప్రదేశ్ కాలనీ యువత కృతజ్ఞతలను తెలియజేశారు. తెలియజేస్తున్నారు.ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ , తహసిల్దార్ , మున్సిపల్ కమిషనర్ సచివాలయ సిబ్బందిలకు గ్రామ ప్రజల కృతజ్ఞతలను తెలిపారు.పూర్తి నిర్మాణాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా అతి త్వరగా పూర్తి చేస్తారని ఆశిస్తున్నారు .

## ఐక్యత కోసం ర్యాలీ నిర్వహించిన సీఐ భీమా నాయక్






**పామూరు, అక్టోబర్ 31, క్రైం కౌంటర్** స్వాతంత్ర్య సమరయోధుడు దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం ను పామూరు పట్టణంలో సిఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో సామాజిక ఐక్యత, శాంతి సౌభ్రాతృత్వాల కోసం పామూరు పట్టణంలో పోలీసులు శుక్రవారం ఐక్యత కోసం పరిగెత్తండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ భీమా నాయక్ నేతృత్వం వహించారు.పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగి ప్రజల్లో ఐక్యత, జాతి సౌహార్దంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ, సమాజం అభివృద్ధి చెందాలంటే అందరూ కలసి ముందుకు సాగాలని, చిన్నతనాలు, భిన్నతలను పక్కనబెట్టి ఐక్యతతో జీవించాలని అన్నారు. యువతలో దేశభక్తి, సేవాస్పృహ పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. శాంతి ప్రతిజ్ఞ చేయించారు ఈ ర్యాలీలో ఎస్సై టి కిషోర్ బాబు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉధృతంగా గుండ్లకమ్మ వరద... ఇంకా జలదిగ్బంధంలోనే పలు గ్రామాలు



ఒంగోలు/విశాఖపట్నం, అక్టోబరు 31 మొంథా తుఫాను నుంచి ప్రకాశం జిల్లా ప్రజానీకం తేరుకోలేదు. వర్షాలు ఆగినా పైనుంచి వస్తున్న వరద ప్రవాహాలకు జిల్లాలోని పలుగ్రామాలు జలమయమయ్యాయి. వేలాది ఇళ్లలోకి నీరు చేరింది. గుండ్లకమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రాజెక్టును ప్రారంభించి 17 ఏళ్లు అవుతుండగా ఈ స్థాయిలో వరద రావడం ఇదే ప్రథమం. నీటి నిల్వ సామర్థ్యం 3.89 టీఎంసీలు కాగా, 3.30 టీఎంసీల వరకు నిల్వ ఉంచి మిగిలిన నీటిని దిగువకు వదిలేస్తున్నారు. ఎగువ నుంచి 98వేల క్యూసెక్కుల వరద వస్తుండగా పది గేట్లు ఎత్తి 80వేల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. దీంతో దిగువన మూడు మండలాల్లోని పది గ్రామాల్లోకి నీరు చేరింది. మద్దిరాలపాడు పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఇక్కడ ఒంగోలు–దిగమర్రు హైవేపై రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లపైకి వరద రావడంతో వెల్లంపల్లి–తాళ్లూరు, త్రోవగుంట–ఉలిచి మార్గాల్లోనూ రాకపోకలు నిలిచాయి. ఏటొడ్డు ఉప్పలపాడు చుట్టూ నీరు చేరడంతో గ్రామస్థులు బుధవారం రాత్రంతా మేడలు ఎక్కి బిక్కుబిక్కుమంటూ గడిపారు. గురువారం సాయంత్రానికి ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు పడవల్లో వారికి ఆహారం, నీరు అందించాయి. అమ్మనబ్రోలు, వినోదరాయునిపాలెం, చేకూరపాడు, కనపర్తి తదితర గ్రామాల్లోనూ గుండ్లకమ్మ నీరు పంట పొలాలను ముంచెత్తింది. గత 24గంటల్లో సుమారు 9 టీఎంసీల నీటిని డ్యాం నుంచి దిగువకు వదిలారు. కొత్తపట్నం మండలానికి ఒంగోలుతో సంబంధాలు తెగిపోగా కొండపి మండల కేంద్రానికి ఒంగోలు నుంచి వెళ్లే అన్ని మార్గాల్లోనూ రవాణా నిలిచింది. అర్ధవీడు మండలం బోల్లుపల్లి వాగు ఉధృతికి రోడ్లు దెబ్బతిని 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో సుమారు 25వేల హెక్టార్లలో పత్తి, మిర్చి, సజ్జ, కంది, వరి పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇంకా 50వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో పంటలు నీటిలోనే ఉన్నాయి.అయితే, వర్షాలు ఆగడంతో తక్షణ సహాయక చర్యలను అధికార యంత్రాంగం ముమ్మరంగా చేసింది. బాధిత కుటుంబాలకు బియ్యంతోపాటు ఇతర సరుకులు పంపిణీ చేపట్టారు. దెబ్బతిన్న రోడ్లు, గండ్లుపడ్డ చెరువులకు అత్యవసర పనులు చేపట్టారు. ఒంగోలు నగరంలో చెర్వుకొమ్ముపాలెంలో మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పాతసింగరాయకొండ పంచాయతీలోని మల్లికార్జున్‌నగర్ గిరిజన కాలనీలో బాధితులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య బియ్యం పంపిణీ చేశారు.

విశాఖలో బాధితులకు సాయం పంపిణీ

విశాఖ జిల్లాలో తుఫాన్ బాధితులకు గురువారం ఆర్థిక సాయం పంపిణీ చేశారు. ముంపు, కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్నవారిని ముందుజాగ్రత్త చర్యగా పునరావాస శిబిరాలకు తరలించిన సంగతి తెలిసిందే. వారికి ఒక్కొక్కరికీ రూ.వెయ్యి, కుటుంబానికి అత్యధికంగా రూ.3 వేలు చొప్పున అందజేశారు. జిల్లాలోని ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల్లోని 21 గ్రామాల్లో 10.77 హెక్టార్లలో వరి పంట ధ్వంసమైనట్టు అధికారులు గుర్తించారు.

## కర్నూలు బస్సు ప్రమాదం.. 27 మందిపై పోలీసులు కేసు నమోదు

కర్నూలు, అక్టోబర్ 31: ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ సమీపంలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి బస్సు దగ్ధమైంది. ఈ ప్రమాదంపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై ఫిర్యాదు అందడంతో కర్నూలు తాలుకా అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా 27 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ జాబితాలో ఆరే శ్యామల, సీవీ రెడ్డి, కందుకూరి గోపికృష్ణతోపాటు వైసీపీ అధికార ఎక్స్ పేజీ నిర్వాహకులు ఉన్నారు.ఈ కర్నూలు బస్సు ప్రమాదం బెల్టు షాపులు, కల్తీ మద్యం కారణంగానే జరిగిందంటూ వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. ఆ క్రమంలో కర్నూలు మండలం బి. తాండ్రపాడుకు చెందిన పేరపోగు వెనుములయ్య పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్టోబర్ 24వ తేదీ తెల్లవారుజామున చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

# సినిమా



## డీప్ ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదు.

భారతదేశ ఉక్కు మనిషి, అఖండ భారత్ నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా ' (జాతీయ ఐక్యతా దినోత్సవం)గా జరుపుకుంటున్న సందర్భంగా, హైదరాబాద్ సిటీ పోలీస్లు ఈరోజు (అక్టోబర్ 31న) ఉదయం 'రన్ ఫర్ యూనిటీ' ని ఘనంగా నిర్వహించారు. ఈ రన్ ముఖ్యంగా పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్, హైదరాబాద్‌తో పాటు సిటీ పోలీస్ పరిధిలోని ఏడు జోన్లలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ రాజకీయ ఏకీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన అద్భుతమైన కృషిని స్ఫూర్తిగా తీసుకుని, దేశ సమైక్యత, సమగ్రత మరియు భద్రతకు కట్టుబడి ఉన్నామని ఈ కార్యక్రమం ద్వారా మరోసారి చాటి చెప్పడం జరిగింది. ఈ 'రన్ ఫర్ యూనిటీ' లో సుమారు 5000 మంది పౌరులు, రన్నర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా.. అలాగే శివధర్ రెడ్డి, ఐపీఎస్ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, తెలంగాణ)లు హాజరయ్యారు. వీరితో పాటు సందీప్ శాండిల్య (రిటైర్డ్ ఐపిఎస్, డైరెక్టర్ ఈగల్),యం.యం. భగవత్ ఐపిఎస్, (అడిషినల్ డిజిపి ఎల్. అండ్ ఓ తెలంగాణ), వి.సి. సజ్జనార్ (కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్), తఫ్సీర్ ఇకుబాల్ ఐపిఎస్( జాయింట్ సిపి లా ఆండ్ ఆర్డర్), డి. జోయల్ డెవిస్ ఐపిఎస్( జాయింట్ సిపి ట్రాఫిక్), కె. శిల్పావల్లి ఐపిఎస్( డిసిపి సెంట్రల్ జోన్), కె. అపూర్వారావు ఐపిఎస్( డిసిపి స్పెషల్ బ్రాంచ్), ధార కవిత (డిసిపి, సైబర్ క్రైమ్), లావణ్య నాయక్ జాదవ్ (డిసిపి, వుమెన్ సేఫ్టీ) ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. " ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ధృఢ సంకల్పం, ఆయన విజన్, కార్యదీక్షత, ధైర్యం%ౌ% ఇవన్నీ మనకు ఆదర్శనీయం. అటువంటి మహానుభావుడి జయంతి రోజున 'ఏక్తా దివస్' నిర్వహించడం ఆయనకు మనం ఇస్తున్న గొప్ప గౌరవం. 560 ముక్కలైన దేశాన్ని ఒక్కటి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్. మన దేశం 'వన్ నేషన్'గా ఉందంటే అది పటేల్ గారు మనకు అందించిన ఒక గొప్ప వరం. ఈ మహత్తర కృషికి మనం ఆయనకు ఎప్పుడూ కృతజ్ఞతతో ఉండాలి. ఆయన ఇచ్చిన 'యూనిటీ ఇన్ డైవర్సిటీ' (భిన్నత్వంలో ఏకత్వం) అనే సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఇలా ఒక ర్యాలీ చేయడం ఇప్పుడున్న యువతకు, భావితరాలకు గొప్ప ప్రేరణ" అని అన్నారు. "డీప్ ఫేక్ అంశాన్ని ఇప్పటికే పోలీసుల దృష్టికి తీసుకెళ్లాను. డీజీపీ, సీపీ సజ్జనార్ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నారు. ఎవరూ డీప్ ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదు. దీనిపై ఒక చట్టం తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తున్నారు. అది జరగాలని కోరుకుంటున్నాను. దీంతో సామాన్యులకు సైతం రక్షణ కలిగిస్తారు. ఈ విషయంలో సామాన్యులు భయపడాల్సిన అవసరంలేదు" అని అన్నారు చిరు.

శ్రీ వి.సి. సజ్జనార్ మాట్లాడుతూ.. యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకుని మంచి సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని తెలిపారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దు. ముఖ్యంగా, 'డీప్ ఫేక్' అంశాన్ని సీరియస్‌గా తీసుకుని సైబర్ నేరస్థుల మూలాలపై దృష్టి సారించాము. పిల్లలు 5,000 ,10,000 కోసం సైబర్ నేరస్థులకు మ్యూల్ అకౌంట్స్ ఇవ్వడం వల్ల వారు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి అని అన్నాపు, ఈ కార్యక్రమములో హైదరాబాదు సిటీ పోలీసు అధికారులు, సిబ్బంది అందరు పాల్గొన్నారు.





## తప్పక తెలుసుకోండి..

ప్రపంచవ్యాప్తంగా టీ, కాఫీ రోజువారీ జీవితంలో ఒక భాగమైపోయాయి. అవి మెంటల్ రిలీఫ్ , ఉల్లాసం కోసం ఎక్కువగా తాగుతుంటారు. రోజుకు ఐదారుసార్లు తాగితే కానీ కొందరికీ మనశ్శాంతి ఉండదు. అయితే ఇవి మనకు తక్షణ ఆనందాన్ని ఇచ్చినప్పటికీ.. క్రమంగా శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయనే విషయం చాలా మందికి తెలియదు. అందుకే టీ లేదా కాఫీ తాగేటప్పుడు లేదా తర్వాత నీరు త్రాగడం చాలా ముఖ్యం. ఈ విషయంలో నిపుణులు ఏమి చెబుతున్నారో చూద్దాం.ఎప్పుడు నీరు తాగాలి?

నిపుణుల ప్రకారం.. టీ లేదా కాఫీ తాగే ముందు లేదా తర్వాత మీరు ఎప్పుడైనా నీరు త్రాగవచ్చు. కానీ ముఖ్యంగా టీ లేదా కాఫీ తాగిన తర్వాత నీరు త్రాగడం చాలా ముఖ్యం. కాఫీ లేదా టీ తాగిన వెంటనే నీరు తాగడం వల్ల అనేక చిన్న, ఇబ్బంది పెట్టే ఆరోగ్య సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చని వివరించారు. టీ, కాఫీ తర్వాత నీళ్లు తాగడం వల్ల కలిగే 5 ప్రధాన ప్రయోజనాలు:

డీహైడ్రేషన్‌ను నివారించడం

టీ %-% కాఫీలలో కెఫిన్ ఉంటుంది. ఇది డీహైడ్రేషన్‌కు దారితీసే అవకాశం ఉంది. టీ లేదా కాఫీ తాగిన తర్వాత నీరు త్రాగడం వల్ల శరీరం కోల్పోయిన తేమ, ద్రవ సమతుల్యతను తక్షణమే పునరుద్ధరించడానికి సహాయపడుతుంది. ఇది రోజంతా చురుకుగా, శక్తివంతంగా ఉండటానికి దోహదపడుతుంది.

దంతాలపై మరకలు ఉండవు

టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉన్నవారి దంతాలు క్రమంగా పసుపు రంగులోకి మారుతుంటాయి. ఈ పానీయాలలో ఉండే కెఫిన్, టానిన్లు దంతాల ఉపరితలంపై రుకుపోవడం దీనికి కారణం. అయితే టీ లేదా కాఫీ తర్వాత వెంటనే నీరు త్రాగడం వల్ల దంతాల ఉపరితలాన్ని నీరు శుభ్రపరుస్తుంది. తద్వారా మరకలు ఏర్పడే ప్రభావాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

కావిటీలను నివారించడం

టీ, కాఫీలో సాధారణంగా చక్కెర ఉంటుంది. ఈ చక్కెర దంతాలకు అంటుకుని, బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇది క్రమంగా కావిటీలకు దారితీస్తుంది. తాగే నీరు ఈ చక్కెరను కడిగివేసి, కావిటీల నుండి మీ దంతాలను రక్షిస్తుంది.

దుర్వాసన నుండి ఉపశమనం

టీ లేదా కాఫీ తాగిన తర్వాత చాలా మందికి నోటి దుర్వాసన వస్తుంది. ఎందుకంటే కెఫిన్ లాలాజల ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఇది నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలకు అనువైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. నీరు త్రాగటం లాలాజల స్థాయిలను సాధారణ స్థితికి వచ్చి.. నోటిని శుభ్రంగా ఉంచుతుంది.. తద్వారా దుర్వాసనను తొలగిస్తుంది.

అసిడిటీని తగ్గించడం

కొంతమంది టీ లేదా కాఫీ తాగిన తర్వాత తరచుగా గుండెల్లో మంట లేదా అసిడిటీతో బాధపడుతుంటారు. దీనికి కారణం టీ, కాఫీ రెండూ కొంచెం ఆమ్లంగా ఉండటమే. ప్రత్యేకించి వీటిని ఖాళీ కడుపుతో లేదా పెద్ద పరిమాణంలో తీసుకున్నప్పుడు అసిడిటీ పెరుగుతుంది. ఆ తర్వాత నీరు త్రాగడం వల్ల కడుపులోని ఆమ్లాన్ని సమతుల్యం చేయవచ్చు.

ఈ సమస్యలన్నింటినీ నివారించి, నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, హైడ్రేటెడ్‌గా ఉండటానికి టీ లేదా కాఫీ తాగిన వెంటనే నీరు త్రాగడాన్ని అలవాటు చేసుకోవడం చాలా ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.



## నెల పాటు పూర్తిగా అన్నం తినడం మానేస్తే ఏం జరుగుతుందో తెలుసా?

మనలో చాలామందికి అన్నం తినందే రోజు గడవదు. రోజుకు మూడు పూటలూ అన్నం తినే వారు ఉన్నారు. కానీ చాలా మంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అన్నం తినకుండా ఉండటానికి ప్రయత్నిస్తున్నారు. అవును.. కొంతమంది రోజుకు ఒకసారి మాత్రమే అన్నం తింటారు. మరికొందరు అసలు అన్నమే ముట్టుకోరు. కాబట్టి ఇలా అన్నం మానేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందా, ఇది నిజంగా ప్రయోజనకరంగా ఉంటుందా అని చాలా మందికి సందేహం రావచ్చు. అయితే ఓ నెల పాటు అన్నం తినడం పూర్తిగా మానేస్తే శరీరంలో ఎలాంటి మార్పులు జరుగుతాయో ఇక్కడ తెలుసుకుందాం..

ఆకలి, చిరాకు

మన శరీరానికి త్వరగా శక్తినిచ్చే ప్రధాన వనరులలో అన్నం ఒకటి. మీరు అకస్మాత్తుగా అన్నం తినడం మానేస్తే, మీ శరీరం ఈ మార్పుకు అలవాటు పడటానికి కొంత సమయం పడుతుంది. మొదటి కొన్ని రోజుల్లో, మీకు ఆకలి పెరగడం, బలహీనత లేదా కొద్దిగా చిరాకు అనిపించవచ్చు. అందువల్ల, అన్నం బదులుగా మిల్లెట్, బార్లీ, క్వినోవా, గుమ్మడి గింజలు వంటి ఇతర ధాన్యాలను మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది.

బరువు తగ్గడంఅన్నం కార్బోహైడ్రేట్లతో సమృద్ధిగా ఉంటుంది. సులభంగా జీర్ణమవుతుంది. మీరు అన్నం తినడం మానేస్తే, మీ శరీరానికి తక్కువ కేలరీలు లభిస్తాయి. ఫలితంగా ఇది బరువు తగ్గడానికి దారితీస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు అన్నం తీసుకోవడం తగ్గించవచ్చు.

## 20 బంతుల్లోనే..

ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో అద్భుతంగా రాణించిన రిషబ్ పంత్ గాయంతో రెస్ట్ మోడ్‌లోకి వెళ్లాడు. ఈ క్రమంలో ఇండియా ఏ కెప్టెన్‌గా రీఎంట్రీ ఇచ్చిన రిషబ్ పంత్.. దక్షిణాఫ్రికా ఏతో జరిగిన తొలి అనధికారిక మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు. అంటే, 99 రోజుల తర్వాత తిరిగి వచ్చిన పంత్ కేవలం 20 బంతుల్లోనే ఔటయ్యాడు. ఓపెనర్ ఆయుష్ మాత్రే అర్ధ శతంక మాత్రమే చేయగలిగాడు. మరే ఇతర బ్యాట్స్‌మెన్స్ కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేకోయారు. ఇది పర్యాటక జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 75 పరుగుల ఆధిక్యాన్ని ఇచ్చింది.నిరాశపరిచిన రిషబ్ పంత్..ఇంగ్లాండ్‌తో జరిగిన నాల్గవ టెస్ట్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు టీమ్ ఇండియా వెటరన్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ గాయపడ్డాడు. ఆ తర్వాత దాదాపు మూడు నెలలు ఆటకు దూరంగా ఉన్నాడు. అక్టోబర్ 30న బెంగళూరులో ప్రారంభమైన దక్షిణాఫ్రికా ఏతో జరిగిన మొదటి అనధికారిక మ్యాచ్‌లో అతను తిరిగి మైదానంలోకి అడుగుపెట్టాడు.

దక్షిణాఫ్రికా 'ఏ' తొలి ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌట్ అయింది. మ్యాచ్ రెండో రోజు ఇండియా 'ఏ' తొలి ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ బాగా రాణిస్తాడని భావించారు. కానీ, అతను 20 బంతుల్లో రెండు ఫోర్లతో సహా 17 పరుగులు మాత్రమే చేసి 234 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఇండియా 'ఏ' తొలి ఇన్నింగ్స్‌లో 234 పరుగులకు ఆలౌట్ అయింది. ఆతిథ్య జట్టు తరపున ఆయుష్ మాత్రే మాత్రమే హాఫ్ సెంచరీ చేశాడు.ఆయుష్ మాత్రే అద్భుతమైన ఇన్నింగ్స్..

ఇండియా ఏ ఓపెనర్లు ఆయుష్ మాత్రే , సాయి సుదర్శన్ జట్టుకు అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. వీరు మొదటి వికెట్‌కు 90 పరుగులు జోడించారు. ఈ సమయంలో ఆయుష్ వేగంగా పరుగులు సాధిస్తూ, 76 బంతుల్లో 10 ఫోర్లతో 65 పరుగులు చేశాడు. సాయి సుదర్శన్ 94 బంతుల్లో 3 ఫోర్లతో 32 పరుగులు చేశాడు. ఆయుష్ బదోని 47 బంతుల్లో 5 ఫోర్ల సహాయంతో 38 పరుగులు చేశాడు. ఇతర బ్యాట్స్‌మెన్స్ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. ప్రేనేలన్ సుబ్రాయెన్ 5 వికెట్లు పడగొట్టి అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఇండియా ఏ కెప్టెన్ రిషబ్ పంత్ అద్భుతమైన ఫస్ట్ క్లాస్ రికార్డును కలిగి ఉన్నాడు.

ఫస్ట్ క్లాస్‌లో పంత్ ప్రదర్శన..

ఇండియా ఏ కెప్టెన్ రిషబ్ పంత్ ఇప్పటివరకు 73 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. 66 ఇన్నింగ్స్‌లలో, అతను 47.06 సగటుతో 5365 పరుగులు చేశాడు. వాటిలో 13 సెంచరీలు, 27 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రెండవ ఇన్నింగ్స్‌లో అతని నుంచి బలమైన ప్రదర్శన కోసం జట్టు ఆశిస్తుంది.



## ఫలించని అభిషేక్ పోరాటం..

ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు 4 వికెట్ల తేడాతో ఓడిపోయింది. శుక్రవారం మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 13.2 ఓవర్లలో 6 వికెట్లకు 126 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. టాస్ ఓడిన తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు పేలవమైన ఆరంభం లభించింది. శుభ్‌మాన్ గిల్ (5 పరుగులు), సంజు సామ్సన్ (2 పరుగులు), తిలక్ వర్మ (0), సూర్యకుమార్ యాదవ్ (1 పరుగు) తీవ్రంగా నిరాశ పరిచారు.హర్షిత్ రాణాతో కలిసి అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పి భారత్ స్కోరును 100 దాటించారు. అభిషేక్ 37 బంతుల్లో 68 పరుగులు చేశాడు. అతని అవుట్ తర్వాత, భారత్ 18.4 ఓవర్లలో 125 పరుగులకే ఆలౌట్ అయింది. తొమ్మిది మంది బ్యాట్స్‌మెన్స్ రెండంకెల స్కోరును చేరుకోలేకపోయారు. ఆస్ట్రేలియాకు చెందిన జోష్ హాజిల్‌వుడ్ మూడు వికెట్లు పడగొట్టాడు. జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్ చెరో రెండు వికెట్లు పడగొట్టాడు. స్టోయినిస్ ఒక వికెట్ తీసుకున్నాడు. ఇద్దరు బ్యాట్స్‌మెన్ రనౌట్ అయ్యారు. ఇక మూడో మ్యాచ్ నవంబర్ 2న హోబర్ట్‌లో జరగనుంది.ఆస్ట్రేలియా: ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ (కెప్టెన్), జోష్ ఇంగ్లిస్, టిమ్ డేవిడ్, మిచెల్ ఓవెన్, మార్కస్ స్టోయినిస్, మాథ్యూ షార్ట్, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్, మాట్ కున్‌హెమన్, జోష్ హేజిల్‌వుడ్.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H.NO. 1-94, NEKUNAMPURAM, POKUR, PRAKASAM, ANDHRA PRADESH - 523113.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.